# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 64, EDITOR:CHERUKU UPENDAR, DATE : THURSDAY 29 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 64, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 29 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## 12న తెలంగాణకు మోడీ

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణలో నాలుగైదు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ప్రధాన పార్టీలన్నీ విజయం కోసం ఎప్పుడో ప్లాన్స్ అమలు చేస్తున్నాయి. వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ట్రై చేస్తున్నారు. ముఖ్యంగా బీజేపీ అధినాయకత్వం తెలంగాణపై మరింత ఫోకస్ పెట్టింది. ఇప్పటికే రాష్ట్రనాయకులను ఢిల్లీ పిలిచి మాట్లాడింది. ఇప్పుడు

మిగతా 2లో...

## కాంగ్రెస్‌లో ... కొత్త కలవరం

- తెలంగాణాలో చేరికలతో పెరిగిన జోష్
- అందరూ సమన్వయంతో ఉండాలని సూచనలు
- ఇంతలోనే పార్టీలో మొదలైన చిచ్చు
- ఇద్దరు కీలక నేతలపై వేటు వేస్తారా..!

నల్గొండ-ప్రభాతసూర్యుడు

కొత్త చేరికలతో జోరుమీదున్న తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త కలవరం మొదలైందా?? ఆ నేతల పై దుష్ప్రచారం చేస్తున్నది ఎవరు..? సొంత పార్టీ నేతల తీరు పై అసంతృప్తి ఉన్న ఆ సీనియర్ నేతలు కి అధిష్టానం ఇచ్చిన హామీ ఏంటి?? ఆ నేతల పిర్యాదు తో చర్యలు తీసుకుంటారా?? ఎన్నికల వేల కలిసి పని చేస్తారా?? గ్రూపు లతో నష్టం కలిగిస్తారా?? కర్ణాటక ఎన్నికల తరువాత తెలంగాణ కాంగ్రెస్ లో కొత్త జోష్ వచ్చిన భారీగా చేరికలు కొనసాగుతున్నాయి.. అధికార బిఆరెస్ కి తామే ప్రత్యామ్నాయం అనుకుంటున్న కాంగ్రెస్‌లో కొత్త చిచ్చు మొదలైంది.. మాజీ పిసిసి అధ్యక్షుడు ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి పై సొంత పార్టీ నేతలే తనని టార్గెట్ చేసి బిఆరెస్ లోకి వెళ్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని అధిష్టానానికి పిర్యాదు చేశారు.ఉత్తమ్ కుమార్ రెడ్డికి మద్దతుగా జగ్గారెడ్డి కూడా పిర్యాదు చేసినట్లు సమాచారం.. ఓ మీడియా ఛానెల్ తో పాటు కొన్ని పత్రికలు తాను పార్టీ మారుతున్న అంటూ చేస్తున్నా ప్రచారం వెనుక రేవంత్ హస్తం ఉందంటూ ఉత్తమ్ మండిపడ్డారు.. మరోవైపు జగ్గారెడ్డి సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. పార్టీ కోసం తాను ఎంతో చేసానని అయినా తనని కోవర్ట్ ముద్ర వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. తనపై కోవర్ట్ ముద్ర తొలగించుకోవడానికి ప్రతిసారి శీల పరీక్ష చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్ని రాహుల్ గాంధీ కి వివరిస్తానన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పై గత కొంతకాలంగా వార్ రూమ్ కేంద్రంగా దుష్ప్రచారం చేస్తున్నారని అది కాంగ్రెస్ పార్టీకి సంబందించిన నేతలే అని గతంలో ఆయన పోలీస్ స్టేషన్ లో సైతం పిర్యాదు చేశారు..

మిగతా 2లో...

## హైదరాబాద్‌లో గుజరాత్ ఏటీఎస్ సోదాల కలకలం




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

తెలంగాణలో ఉగ్రవాద కార్యకలాపాలు మళ్లీ కలకలం రేపుతున్నాయి. గుజరాత్‌లోని ఉగ్రవాద అనుమానితుడితో రామగుండం అమ్మాయి చాట్ చేయడం ఇప్పుడు కలకలం కలిగిస్తోంది. ఫేస్‌బుక్ ద్వారా జరిగిన పరిచయంతో ఇది సాదాసీదాగా సాగిన సంభాషణా.. లేదంటే మరేదైనా కోణం ఉందా అని తేల్చేపనిలో ఉంది ఏటీఎస్ (యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్). ప్రస్తుతం అనుమానాలగానే చెప్పిన గుజరాత్ ఏటీఎస్ అధికారులు.. సదరు బాలికను హైదరాబాద్ తరలించారు. ఆమె ఫోన్, సంభాషణలు పరిశీలించిన తర్వాత ఓ క్లారిటీ ఇస్తామన్నారు. ఏటీఎస్‌అదుపులో ఉన్న బాలిక వయసు 18 ఏళ్లు. ఆరోతరగతి తర్వాత చదువు ఆపేసింది. తరచూ మొబైల్‌లో ఉంటుంటే గేమ్స్ ఆడుతుంది అనుకున్నాం

మిగతా 2లో...

## తెలంగాణ కాంగ్రెస్‌లో జులై 2 టెన్షన్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కర్నాటక ఫలితాలతో జోష్ మీదున్న తెలంగాణ కాంగ్రెస్‌కు ఇప్పుడు కొత్త టెన్షన్ మొదలైంది. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రతో ఆ పార్టీకి మరింత ఊపొచ్చింది. జూలై 2వ తేదీన భట్టి పాదయాత్ర ఖమ్మంలో ముగుస్తుంది. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించి, ముఖ్య అతిథులుగా రాహుల్, ప్రియాంకగాంధీలను ఆహ్వానించాలని భావిస్తోంది. ఇక్కడివరకూ బాగానే ఉంది. అయితే, అదే రోజు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గత మూడు నాలుగు నెలల నుంచి మండుటెండల్లో భట్టి పాదయాత్ర నిర్వహించి, పార్టీని అధికారంలోకి తేవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు.ఈ సమయంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

మిగతా 2లో...

## రాజ్యసభ ఎన్నికలకు నగారా

న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు



రాజ్యసభ ఎన్నికలకు నగారా మోగింది. వచ్చే నెల 24వ తేదిన పది రాజ్యసభ సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. కేంద్రమంత్రి జై శంకర్ సహా పది మంది సభ్యుల పదవి కాలం పూర్తి కానుంది. అందుకోసమే ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. దీనికి సంబంధించి షెడ్యుల్ విడుదల చేసింది. ఈ ఏడాది జులై-ఆగస్ట్ మధ్య గోవా, గుజరాత్, పశ్చిమ బెంగాల్ నుంచి 10 రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నట్లు తెలిపింది. అయితే పశ్చిమబెంగాల్ ఆరు స్థానాలకు ఎన్నికలు జరగనుండగా.. గుజరాత్‌లో మూడు, గోవాలో ఒక స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానాలకు సంబంధించి జులై 6న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. జులై 13 వరకు నామినేషన్లు వేసేందుకు అవకాశం ఉండగా.. ఉపసంహరణకు జులై 17న

మిగతా 2లో...

## సైకోను ఎమ్మెల్సీని చేసారు

### ఈటల రాజేందర్

హన్మకొండ- ప్రభాత సూర్యుడు



హుజూరాబాద్ లో వందలకొట్లు ఖర్చు పెట్టినా గెలవలేదు అని, ప్రజలకు ఆయన పద్దతి రుచి చూపించేందుకు ఒక సైకోకు ఎమ్మెల్సీ ఇచ్చి నన్ను హింస పెట్టే పని చేస్తున్నారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. బుధవారం నాడు అయన ఖాజీపేట రైల్వే స్టేషన్ లో మీడియాతో మాట్లాడారు. ప్రజలందరినీ, అణగారిన వర్గాల వారిని బెదిరించడం చేస్తున్నారు. ప్రెస్ వారిని

మిగతా 2లో...

## ప్రజలకు సీఎం కేసీఆర్ బక్రీద్ శుభాకాంక్షలు


హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



సమష్టి ప్రయోజనం కోసం వ్యక్తిగత స్వార్థాన్ని విడిచి త్యాగాలకు సిద్ధపడ్డప్పుడే సమాజ హితం జరుగుతుందని, త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ" విశ్వ మానవాళికి అందిస్తుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు తెలిపారు. బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పర్వదినాన్ని( జూన్ 29) పురస్కరించుకొని ప్రజలకు సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, కరుణ, విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు. సకల మత విశ్వాసాలను సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో పాలన కొనసాగుతున్నదని సీఎం అన్నారు. అన్ని వర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలసి జీవించేలా,గంగ జమున తహజీబ్ ను కాపాడుకుంటూ తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరం ను కొనసాగిస్తున్నామన్నారు. దేశానికే ఆదర్శవంతమైన లౌకిక ఆధ్యాత్మిక కార్యాచరణ రాష్ట్రంలో అమలవుతుందని తెలిపారు. ఇస్లాం సహా మైనారిటీ మతస్తుల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని వివరించారు. అల్లా దయ ప్రజలందరి పై ఉండాలని, ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## కామ్రేడ్స్‌తో పొత్తుకు బీఆర్ఎస్ లెఫ్టా-రైటా

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



మునుగోడు బై ఎలక్షన్‌లో ఆ స్నేహం చూసి అసెంబ్లీ ఎన్నికలనాటికి ఫ్రెండ్‌షిప్ స్ట్రాంగ్ అవుతుందనుకున్నారు. ఖమ్మం, నల్గొండ సహా కొన్ని జిల్లాల్లో గెలుపోటములను ప్రభావితం చేసే వామపక్షాలతో బీఆర్ఎస్‌కి పొత్తు కుదరడం ఖాయమనే అనుకున్నారు. పొత్తులుంటాయని ఆ పార్టీల ముఖ్యనేతలు చెప్పకపోయినా. .కాదనైతే ఇప్పటిదాకా ఖండించలేదు. కానీ ఎన్నికలకు ఆర్నెల్ల సమయమే ఉన్నా? పొత్తుల దిశగా అడుగులు మాత్రం పడలేదు. అదే సమయంలో జాతీయస్థాయిలో కాంగ్రెస్ ఇతర విపక్షపార్టీలతో కలిసి కదిలేందుకు కామ్రేడ్లు సిద్ధమవుతున్నారు. దీంతో దాని ఎఫెక్ట్ తెలంగాణపైనా పడటం ఖాయంలా కనిపిస్తోంది. పాట్నా సమావేశం తర్వాత విపక్షపార్టీల ఐక్యతపై క్లారిటీ వస్తోంది. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్ సహా మిగిలిన ప్రధాన విపక్షపార్టీలు ఒకేతాటిపైకొస్తున్నాయి. వామపక్షపార్టీల జాతీయ నేతలు ఈ మీటింగ్‌కి

మిగతా 2లో...

## పవన్ నాకు అన్న లాంటి వాడు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ఏపీ రాజకీయాలపై మంత్రి కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ ఏపీలోనూ పోటీచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మాత్రమే ఏపీ ప్రయోజనాలను కాపాడగలరని చెప్పుకొచ్చారు. ప్రజలు అనుకుంటే ఏదైనా జరుగుతుందన్నారు. సీఎం జగన్ జగన్, లోకేశ్, పవన్ తో తనకు ఉన్న సంబంధాల గురించి

మిగతా 2లో...

## హైదరాబాద్‌లో గుజరాత్
# ఏటీఎస్ సోదాల కలకలం

(మొదటిపేజీ తరువాయి)
అంటున్నారు తల్లిదండ్రులు. ఏటీఎస్ అధికారులు వచ్చే వరకూ ఆమె సోషల్ మీడియా అకౌంట్స్ గురించిగానీ, ఆమె చాటింగ్స్ గురించిగానీ తెలియదంటున్నారు. అయితే అధికారులు చెప్పింది కూడా కేవలం అనుమానాలే అని, ఎలాంటి టెర్రర్ కోణాలను ధృవీకరించలేదని చెబుతున్నారు.మరోవైపు హైదరాబాద్‌లోనూ విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు ఏటీఎస్ అధికారులు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతల్లో తనిఖీలు చేస్తున్నాయి. ఈక్రమంలో రామగుండంలో ఒకరు, వరంగల్‌లో ఇద్దరు, హైదరాబాద్‌లో ఇద్దరు అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి కాలాపత్తర్ కు చెందిన (41) అదుపులోకి తీసుకున్న ఏటీఎస్ అధికారులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక టోలిచౌకి లో నివాసం ఉంటున్న మొహమ్మద్ జవీద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అమీర్‌పేటలోని ఓ కోచింగ్ సెంటర్‌లో సాఫ్ట్‌వేర్ ట్రైనర్‌గా జవీద్ పని చేస్తున్నారు. బక్రిద్ సందర్భంగా నాలుగు రోజుల క్రితం ఆయన తన కూతురితో రామగుండం వెళ్లారు. కోచింగ్ సెంటర్ కేంద్రంగా జవీద్ కార్యకలాపాలపై అరా తీస్తోంది ఏటీఎస్. ఈక్రమంలో అమీర్ పేటను జల్లెడ పడుతున్నారు. నాలుగు కోచింగ్ సెంటర్ ల సీసీ కెమెరా ఫుటేజ్ పరిశీలిస్తున్నారు. కోచింగ్ మాటున ఉగ్ర శిక్షణ ఇచ్చినట్టు అనుమానిస్తున్నారు గుజరాత్ ఏటీఎస్ అధికారులు. వీరి వివరాలను పూర్తిగా ఆరా తీసే పనిలో నిమగ్నమయ్యారు ఏటీఎస్ అధికారులు.

## తెలంగాణ కాంగ్రెస్‌లో
# జూలై 2 టెన్షన్

(మొదటిపేజీ తరువాయి)
పట్టుబడుతున్నారు. భట్టికి మైలేజ్ వెళ్లకుండా మమ అనిపిస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరోవర్గం నేతలు మాత్రం పొంగులేటి సభలోనే భట్టిని సన్మానిస్తే సరిపోతుందని భావిస్తున్నారు. అయితే, భట్టి పాదయాత్ర ముగింపు సభకు రాహుల్ లేదా ప్రియాంకగాంధీ హాజరయ్యే ఛాన్స్ ఉంది. ఈ విషయంపై నిన్న కాంగ్రెస్ స్ట్రాటజీ మీటింగ్‌లో కూడా చర్చ జరిగింది. అదే సమయంలో ఖమ్మంలో భట్టి ముగింపు సభ, పొంగులేటి చేరిక విషయాన్ని కూడా కొందరు సీనియర్ నేతలు అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.పీపుల్స్ మార్చ్ వర్సెస్ పొంగులేటి చేరికగా రెండు వర్గాలుగా మారిపోయాయి. దాంతో రాహుల్ కంప్లయింట్స్ వద్దే వద్దు.. పార్టీ అధికారంలోకి రావాలంటే ఏం చేయాలో చెప్పండి..గతంలో ఇదే చెప్పాను..మీడియా ముందు పార్టీ ఇంటర్నల్ ప్రాబ్లమ్స్ మాట్లడొద్దని సీరియస్ అయ్యారు. ఏదైనా ఉంటే ఖర్గే, కేసీ వేణుగోపాల్ దగ్గర చెప్పుకోవాలని రాహుల్ గట్టిగానే చెప్పినట్లు తెలుస్తోంది.ఇక ఖమ్మం ఎాఖీ గార్డెన్ పక్కన దాదాపు వంద ఎకరాల స్థలంలో బహిరంగ సభకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. 4 లక్షల మంది జన సమీకరణ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది హస్తం పార్టీ.

## సైకోను
# ఎమ్మెల్సీని చేసారు

(మొదటిపేజీ తరువాయి)
కూడా భయపెడుతున్నారు. అసలే పిచ్చోడు వాడికి ప్రగతి భవన్ అండగా ఉంది అని నేను సైలెంట్ గా ఉన్నా.. సీఎం ఆయనకు ఒక స్పెషల్ టాస్క్ ఇచ్చారని తెలిసిందని అన్నారు.పంగిడిపల్లిలో మా మీద దాడి చేశారు. ప్లాన్డ్ గా దాడి చేశారు. పోలీసులు మాత్రం మా వాళ్ళను పట్టుకుపోయు కొట్టి కేసులు పెట్టారు. మొన్న జీఎస్ఆర్ టీవీ కెమెరామన్ వీడియో తీశారని అతని కొట్టే సందర్భంలో.. అతని కులం ముదిరాజ్ అని చెప్పగానే వీరంగం వేశారు. ఇష్టం వచ్చినట్టు బూతులు తిట్టారు. ఈటల రాజేందర్ ను 20 కోట్లు ఇచ్చి చంపుతామని చెప్పినట్టుగా ఆడియో రికార్డ్ అయ్యింది. వాటిపై కంప్లైంట్ ఇచ్చాము. ఇవన్నీ ప్రగతి భవన్ కేంద్రంగా కెసిఆర్ చేస్తున్న పనులని విమర్శించారు. ఈ పనులు ఆపకపోతే హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో, జమ్మికుంట గాంధీ చౌరస్తాలో చెప్పులు మెడలో వేసి తిప్పుతాం అని నిన్నే మా వాళ్ళు చెప్పారు. నయీం కే భయపడలేదు. సాంబశివుడు ను చంపినప్పుడు అక్కడికి వెళ్ళినప్పుడు నేను మాట్లాడుతూ నయీం ను కుక్క చావు చస్తావు అని చెప్పా. అప్పుడు అనేక బెదిరింపులకు దిగారు. అయినా భయపడలేదు. ఇప్పుడు సీఎం చిల్లర గాల్లతో దాడి చేయిస్తా అని అంటే భయపడతానా అని అన్నారు. హుజూరాబాద్ లో జరిగే అరాచకాలపై అనేక సార్లు సీపీ లకు చెప్పినా. నీ కరీంనగర్ సిపి స్పందించలేదు. నీచుల శాడిస్ట్ లను ప్రేరేపిస్తే ఖబడ్దార్. నీ వెంబడి పడతా. కేటీఆర్ నా భద్రత గురించి మాట్లాడినట్లు తెలిసింది. కెసిఆర్ హెచ్చరిస్తున్నా నీ తాత జాగీరు కాదు. రక్షణ కల్పించాల్సిన భాధ్యత ప్రభుత్వానిదే.. కేంద్ర భద్రత ఇస్తుంది అని కూడా టీవీ లోనే చూసా.. ఐబి నివేదిక ఇచ్చివుంటుంది. పోలీసుల రక్షణ కాదు.. ప్రజలే రక్షించుకుంటారు. ఎమ్మెల్సీ నీ వెంటనే బర్తరఫ్ చెయ్యాలి అని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# 12న తెలంగాణకు మోడీ

(మొదటిపేజీ తరువాయి)
అగ్రనేతలు ఒక్కొక్కరుగా తెలంగాణలో పర్యటించబోతున్నారు. అందులో భాగంగా జులై 12 ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాబోతున్నారు. మహా జన్ సంపర్క్ అభియాన్?లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలో పర్యటిస్తారు. ఆయన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నిర్వహించే రోడ్‌షో నిర్వహించబోతున్నారని సమాచారం. కర్ణాటక తరహాలోనే హైదరాబాద్ ?లో కూడా ప్రధాని మోదీ రోడ్ షో ఏర్పాట్లు చేస్తున్నట్లుగా బీజేపీ వర్గాలు తెలిపాయి. మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలో మోదీ రోడ్ షోతో పాటు సికింద్రాబాద్ లేదా హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో భారీ బహిరంగ సభ ఉంటుందని చెబుతున్నారు.

## కామ్రేడ్స్‌తో పొత్తుకు
# బీఆర్ఎస్ లెఫ్టా-రైటా

(మొదటిపేజీ తరువాయి)
హాజరై తమ స్టాండ్ ఏమిటో చెప్పేశారు. జాతీయ పార్టీగా పుంజుకునే ప్రయత్నాల్లో ఉన్న బీఆర్ఎస్.. పాట్నా మీటింగ్‌కి దూరంగా ఉంది. ఇదే సమయంలో బీఆర్ఎస్.. బీజేపీకి దగ్గరయ్యే ప్రయత్నాల్లో ఉందంటూ సంచలన ఆరోపణలు చేస్తున్నారు కాంగ్రెస్ నేతలు. దీంతో తెలంగాణలో కేసీఆర్ పార్టీతో పొత్తుల విషయంలో వామపక్షపార్టీలు పునరాలోచనలో పడ్డట్లు కనిపిస్తోంది. కర్నాటకలో కాంగ్రెస్ విజయం కూడా లెఫ్ట్ పార్టీలపై ప్రభావం చూపిందంటున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి మద్దతుగా నిలిచాయి సీపీఐ, సీపీఎం. అధికారపార్టీ తరపున ప్రచారం కూడా చేశాయి. బైపోల్‌లో గులాబీపార్టీ గెలుపుతో వామపక్షాలతో ఆ పార్టీ బంధం అసెంబ్లీ ఎన్నికలనాటికి మరింత బలపడుతుందని అనుకున్నారు. అయితే కిందిస్థాయి నాయకుల్లో చర్చలే తప్ప ముఖ్య నేతల మధ్య మంతనాలు లేకపోవటంతో పొత్తులుంటాయా లేదా అన్నది ఇప్పటిదాకా ఊహాజనితంగానే ఉంది. పాట్నా సమావేశం తర్వాత అన్ని లెక్కలూ వేసుకున్న వామపక్షపార్టీలు బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో అంత ఆసక్తిగా లేవన్న చర్చ మొదలైంది. బీజేపీని నిలువరించే విషయంలో బీఆర్ఎస్ చొరవ సరిపోదన్న అభిప్రాయంతో ఉన్నారు వామపక్షపార్టీల నేతలు. బీజేపీని ఓడించేందుకు ఏ సెక్యులర్ పార్టీతోనైనా జట్టు కట్టడానికి సిద్ధమంటున్నారు సీపీఐ ముఖ్యనేతలు. తెలంగాణలో బీఆర్ఎస్‌తో పోటీపడే ప్రధాన పక్షం కాంగ్రెసేనని ఆ పార్టీ కీలకనేత నారాయణ స్పష్టంచేయటంతో.. ఆ పార్టీకి పొత్తుల ఆప్షనేంటో అందరికీ అర్ధమైపోతోంది.జాతీయస్థాయిలో కాంగ్రెస్‌తో కలిసినడుస్తూ ఆ పార్టీనే ప్రధాన ప్రత్యర్థిగా భావిస్తున్న బీఆర్ఎస్‌తో పొత్తు కొంత ఇబ్బందికరమేననుకుంటున్నాయ్ వామపక్షాలు. అయితే తమవైపునుంచి పొత్తులుండవన్న ప్రకటన చేయకుండా.. వ్యూహాత్మకంగా వ్యవహరించాలన్న ఆలోచనతో ఉన్నాయి లెఫ్ట్ పార్టీలు. హుస్నాబాద్‌లో బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ని లక్షమెజారిటీతో గెలిపించాలని కేటీఆర్ పిలుపునిస్తే.. అక్కడ ఆయన్ని ఓడించడమే తమ టార్గెట్టని సీపీఐ ప్రకటించింది. హుస్నాబాద్ నుంచి పోటీకి సిద్ధమయ్యారు సీపీఐ రాష్ట్ర నేత చాడ వెంకటరెడ్డి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పోటీచేయాలనుకుంటున్న పాలేరులో కూడా సేమ్ సీన్. వామపక్షపార్టీల ఉనికిఎక్కడిదన్నట్లు అక్కడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే కందాల మాట్లాడారు. దీనికి గట్టి కౌంటరే ఇచ్చారు సీపీఎం నేతలు.బీఆర్ఎస్‌తో పొత్తుండదని తెగేసి చెప్పడంలేదు లెఫ్ట్‌పార్టీలు. కేసీఆర్ పార్టీ రియాక్షన్ ఎలా ఉంటుందోనని వేచిచూస్తున్నాయి. పొత్తులున్నా లేకపోయినా ఎక్కడెక్కడ పోటీచేయాలన్నదానిపై సీపీఐ, సీపీఎం ఇప్పటికే ఓ నిర్ణయానికొచ్చినట్లు కనిపిస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్‌తో పొత్తులపై చర్చలు జరిగితే సీట్ల విషయంలో రాజీపడొద్దన్న పట్టుదలతో ఉన్నారు కామ్రేడ్లు. అదే సమయంలో తమ స్టాండ్ ఏంటో కూడా స్పష్టంచేయాలనుకుంటున్నారు. అందుకే బాల్ ఇప్పుడు బీఆర్ఎస్ కోర్టులోనే ఉందన్న మాట కమ్యూనిస్టు నేతల నోటినుంచి వస్తోంది. రెండుసార్లు అధికారంలోకొచ్చిన బీఆర్ఎస్‌కంటే కర్నాటక విజయంతో స్పీడ్‌పెంచిన కాంగ్రెస్‌తోనే కలిసి కదిలే ఆలోచనతో ఉన్నాయట వామపక్ష పార్టీలు.అదే సమయంలో తాము అడిగినన్ని సీట్లిస్తే కొన్ని షరతులకు లోబడి పొత్తులకు అంగీకరించే అవకాశం కూడా లేకపోలేదన్న వాదన వినిపిస్తోంది. సీపీఐ నేత కూనంనేని వ్యాఖ్యలు దీనికి బలం చేకూర్చేలా ఉన్నాయి. ఆయన చెబుతున్నదాని ప్రకారం బాల్ ఃఖీూ కోర్టులోనే ఉంది. మరి కామ్రేడ్లతో పొత్తుకు గులాబీపార్టీ ముందుకొస్తుందా.. మీ దారి మీరు చూసుకోమంటుందా? ఖమ్మంలాంటి కీలక జిల్లాలో ప్రభావం చూపగల పొంగులేటి కాంగ్రెస్‌లో చేరుతుండటంతో.. బీఆర్ఎస్-వామపక్షాల పొత్తు ప్రయత్నాలు ఏ మలుపు తీసుకుంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా ఉంది.

# రాజ్యసభ ఎన్నికలకు నగారా

(మొదటిపేజీ తరువాయి)
చివరి తేది అని పేర్కొంది.ఇక చివరగా 24వ తేదిన ఉదయం 10 గంటల వరకు నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనుందని తెలిపింది. అలాగే ఫలితాలు కూడా అదే రోజున ప్రకటించనున్నట్లు స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా గత ఏడాది జులైలో రాజ్యసభ ఎన్నికలు జరిగాయి. ఇందులో బీజేపీ 8 స్థానాల్లో గెలిచింది. రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు మూడు రాగా..రాజస్థాన్, మహారాష్ట్రలో ఒక్కో స్థానంలో గెలిచింది. అలాగే పశ్చిమ బెంగాల్‌లోని ఒక రాజ్యసభ స్థానానికి ఉప ఎన్నిక జరగనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గోవా మాజీ సీఎం లుజిన్హో ఫలేరో తన స్థానానికి, తృణమూల్ కాంగ్రెస్‌కు రాజీనామా చేయడంతో ఆ స్థానం ఖాళీ అయినట్లు పేర్కొంది.

# పవన్ నాకు అన్న లాంటి వాడు

(మొదటిపేజీ తరువాయి)
వివరించారు. మోడీ అయినా.. మరెవరైనా భయపడే ప్రసక్తే లేదని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కేంద్రంలో కీలక పాత్ర పోషిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పేర్కొన్నారు. తెలంగాణ మంత్రి కేటీఆర్ తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో పవన్ కళ్యాణ్ గురించి కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి కాస్త నెట్టింట్లో వైరల్ అయ్యాయి.. తనకు పవన్ మంచి ఫ్రెండ్ గా కేటీఆర్ పేర్కొన్నారు. తనకు అన్న లాంటి వాడని చెప్పారు.పలు సందర్భాల్లో కలుసుకున్నామని.. అనేక విషయాలు మాట్లాడుకున్నామని వెల్లడించారు. అనేక అంశాల్లో తమ అభిరుచులు కలుస్తాయని కేటీఆర్ వివరించారు. పవన్ కు సాహిత్యం అంటే ఇష్టమని చెప్పిన కేటీఆర్?తనకు కూడా సాహిత్యం అంటే కొంత ఆసక్తి ఉందన్నారు. తనకు అందరూ స్నేహితులేనని కేటీఆర్ చెప్పుకొచ్చారు. రాజకీయాలకు..స్నేహాలకు సంబంధం లేదన్నారు. ఎవరి రాజకీయాలు వారివి.. ఆయన రాజకీయాలు ఆయనవి.. నా రాజకీయాలు నావి.. ఏపీలో నారా లోకేష్ కూడా బాగా తెలుసు.. జగనన్న కూడా మంచి ఫ్రెండ్.. నాకు అందరు స్నేహితులే.. ఎవరితో ఎలాంటి ఇబ్బందులు లేవు.. అంటూ రాజకీయాలు రాజకీయాలే.. మా స్నేహాలు మావే అన్నట్టు కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక కేటీఆర్ మాట్లాడుతూ మా పార్టీ కూడా ఏపీలో పోటీ చేస్తుందని.. బీజేపీని వ్యతిరేకించే గొంతు బీఆర్ఎస్ కు మాత్రమే ఉందన్నారు. సీఎం కేసీఆర్ మాత్రమే ఏపీ ప్రయోజనాలను కాపాడగలరన్నారు.

## 3 రోజుల రైళ్లు రద్దు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు
ట్రాక్ నిర్వహణ పనులు భద్రక్-ఖరగ్‌పూర్ సెక్షన్ బహనగా బజార్ స్టేషన్ వద్ద జరుగుతున్నాయి. ఈ కారణంగా వరుసగా మూడు రోజులు ట్రైన్లు రద్దయ్యాయి. ఈ మేరకు జూన్ 28, 29, 30 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేయనున్నట్లు వాల్తేరు సీనియర్ డీసీఎం ఎకె త్రిపాఠి మంగళవారం (జూన్ 27) తెలిపారు. దాదాపు 12 ఎక్స్‌ప్రెస్ రైళ్ల సర్వీసులు రద్దు చేసినట్లు ఆయన ప్రకటించారు.హావ్‌డా-సత్యసాయి ప్రశాంతి నిలయం (22831)హైదరాబాద్-షాలిమార్ (18046) ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్‌షాలిమార్-సికింద్రాబాద్ (22849) షాలిమార్- సికింద్రాబాద్ (12773)విశాఖ-షాలిమార్(22854) తాంబరం- సంత్రాగచ్చి (22842)పుదుచ్చేరి-హావ్‌డా (12868)చెన్నై సెంట్రల్-షాలిమార్ (22826)జూన్ 29న రద్దయ్యే ట్రైన్ల వివరాలు..ఎస్ఎంవీ బెంగళూరు- హావ్‌డా (22888)చెన్నై సెంట్రల్- సంత్రాగచ్చి (22808)జూన్ 30న రద్దయ్యే ట్రైన్లు ఇవే..సత్యసాయి ప్రశాంతి నిలయం-హావ్‌డా (22832)సికింద్రాబాద్- షాలిమార్ (22850)

## కాంగ్రెస్‌లో
# కొత్త కలవరం

(మొదటిపేజీ తరువాయి)
గతంలో సేవ్ కాంగ్రెస్ పేరుతో బట్టి ఇంట్లో సీనియర్ నేతల సమావేశం జరిగినప్పుడు సైతం రేవంత్ పై ఉత్తమ్ ఫైర్ అయ్యారు..రాష్ట్ర పార్టీలో కొత్త మంది వ్యవహరిస్తున్న తిరుపై అధిష్టానానికి 10 పేజీల లేఖను రాశారు.. అధిష్టానం ఎన్నికల వేల అందరిని కలుపుకుపోవాలని రేవంత్ కి సూచనలు చేసింది.. దీంతో గతంలో అంటిముట్టనట్టుగా ఉన్న కోమటిరెడ్డి, రేవంత్ చేరికల విషయంలో ఇద్దరు కలిసి పొంగులేటి, జూపల్లి ఇంటికి వెళ్లి తామంతా ఒకటే అని చెప్పే ప్రయత్నం చేశారు.. ఇంతలోనే ఉత్తమ్ కామెంట్స్ చర్చనీయంశంగా మారింది. ఎన్నికల వేల గ్రూప్ రాజకీయాల వల్ల పార్టీకి నష్టం జరిగే అవకాశం ఉన్నందున నేతల మధ్య సమన్వయం చేయడం తో పాటు ఉత్తమ్ పిర్యాదు పై అధిష్టానం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి మరి.

**ఇద్దరిపై వేటు వేస్తే ఆల్ సెట్..**

కర్నాటక ఎన్నికల గెలుపుతో ఊపులో ఉన్న టీ కాంగ్రెస్‌లో చేరికలు మరింత జోష్ నింపుతున్నాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా పేరు ఉన్నప్పటికీ అధికారానికి రెండు సార్లు దూరంగా ఉన్న కాంగ్రెస్.. ఈ సారి ఎలాగైనా తెలంగాణలో పవర్‌లోకి రావాలని ప్రయత్నిస్తోంది. అధికార బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఇందుకోసం ఏ చిన్న అవకాశం దొరికినా హస్తం పార్టీ విడిచిపెట్టడం లేదు. ఓ వైపు చేరికల స్పీడ్ పెంచిన కాంగ్రెస్.. మరోవైపు అధికార పార్టీ వైఫల్యాలపై విమర్శల వర్షం కురిపిస్తోంది. రానున్న ఎన్నికలపై చర్చించేందుకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఏఐసీసీ అగ్ర నేతలతో భేటీ అయ్యారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లిఖార్జున ఖర్గే, పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణు గోపాల్ వంటి నేతలతో టీ కాంగ్రెస్ స్ట్రాటజీ కమిటీ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు సమాచారం. ఈ సారి ఎలాగైనా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలకు రాహుల్ దిశానిర్దేశం చేసినట్లు టాక్. అంతేకాకుండా ఇవాళ జరిగిన స్టాటజీకి కమిటీ భేటీలో టీ కాంగ్రెస్ నేతలకు రాహల్ గాంధీ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.నేతలు విబేధాల పేరుతో నోటికొచ్చినట్లు కామెంట్స్ చేయొద్దని.. పార్టీ అంతర్గత విషయాలపై మీడియాకు ఎక్కొద్దని టీ కాంగ్రెస్ నేతలకు రాహుల్ గాంధీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇకపై పార్టీకి సంబంధించిన ఇంటర్నల్ మ్యాటర్స్ బహిరంగ వేదికలపై మాట్లాడితే అధిష్టానం కఠిన చర్యలు తీసుకుంటుందని నేతలకు తేల్చి చెప్పారు. నేతల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్నా, విభేదాలు వచ్చినా వాటిని నిర్దిష్ట వేదికల మీద చర్చించుకుని పరిష్కరించుకోవాలని సూచించారు. లేదా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దృష్టికి, లేకపోతే తనతో మాట్లాడాలని స్పష్టం చేశారు. ఇకపై పార్టీ నిబంధలను ఉల్లంఘిస్తే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని రాహుల్ తేల్చి చెప్పారు. పార్టీ కోసం అన్ని స్థాయిల్లోని నేతలు కలిసికట్టుగా, ఐక్యంగా పనిచేయాల్సిందేనని కుండబద్దలు కొట్టారు.పార్టీలో ఏ నాయకులు ఏం చేస్తున్నారో తనకు అంతా తెలుసని అన్నారు. ఇప్పటివరకూ ఎవరెవరు పార్టీ కోసం ఏం చేశారో, ఇప్పుడు ఏం చేస్తున్నారో తన దగ్గర నిర్దిష్ట సమాచారమే ఉన్నదని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో పార్టీ అంతర్గత విషయాలు బయట మాట్లాడకుండా ఇన్‌చార్జితోనే తేల్చుకోవాలని సూచించారు. అంతేకాకుండా తెలంగాణ కాంగ్రెస్‌లో ఇద్దరు నేతలపై వేటు వేస్తే పార్టీలో అంతా సెట్ అవుతోందని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం.తెలంగాణలో ఓ ఇద్దరు నేతలు దొరికేలా ఉన్నారని.. వారికి అధికారం కావాలో.. మీడియాలో కనిపించడం కావాలో డిసైడ్ చేసుకోవాలని రాహుల్ హెచ్చరించినట్లు తెలుస్తోంది. అలాగే వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక బాధ్యత పూర్తిగా హైకమాండ్‌దేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కాగా, ఇద్దరి నేతలపై వేటు వేస్తే అంతా సెట్ అవుతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో సంచలనంగా మారాయి. రాహుల్ గాంధీ సీరియస్ అయిన ఆ ఇద్దరు నేతలు ఎవరు అనే దానిపై జోరుగా చర్చ సాగుతోంది. రాహుల్ చెప్పినట్లుగానే ఎన్నికల ముందు ఇద్దరు కీలక నేతలపై వేటు వేస్తారా..అసలు ఆ ఇద్దరు నేతలు ఎవరు.. ఉన్నట్లుండి రాహుల్ ఇంత సీరియస్ వార్నింగ్ ఇవ్వడానికి కారణం ఏంటి అని రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## మూడో రోజు రైతుబంధు రూ.1325.24 కోట్లు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు
మూడవ రోజు బుధవారం 10.89 లక్షల రైతుల ఖాతాలలో జమ అయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు 50.43 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ.3246.42 కోట్లు జమ చేసాం. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో పథకాల అమలు అవుతోంది. వ్యవసాయం, రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది. అందుకే జనాభాలో అధికశాతం ఆధారపడిన వ్యవసాయరంగం బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేయూతనిస్తున్నారని అయన అన్నారు.

## సంపాదకీయం

# 2050 నాటికి నీటి సంక్షోభం

ప్రపంచవ్యాప్తంగా నీటి వ్యాపారం విలువ 27 వేల కోట్ల డాలర్లు. నీటిపై వివిధ దేశాల్లో బడా బహుళజాతి సంస్థలు ప్రభుత్వాల నుంచి హక్కులు పొంది నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల రూపాయలను తరలించుకుపోతున్నాయి. దీంతో క్రమంగా సహజ నీటి వనరులపై ప్రజలు హక్కులను కోల్పోతున్నారు. ప్రకృతి సహజమైన నీరు సకల జీవరాసులకు సహజంగా లభించాలి. నీటిని తాగు, సాగు అవసరాలకై ప్రజలందరికీ అందేలా చూడటం ప్రభుత్వాల కనీస బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చటంలో పాలక ప్రభుత్వాలు అత్యధికం విఫలమౌతూ వస్తున్నాయి. సహజమైన నీటి వనరులు లేకపోతే మానవ మనుగడే ప్రశ్నార్ధకమౌతుంది. ఇంతటి ప్రాధాన్యత గల సహజమైన నీరు గత మూడు దశాబ్దాలకు పైగా ప్రైవేట్ పరం చేయడం తీవ్రమైంది.గత 70 సంవత్సరాలలో ప్రపంచ జనాభా మూడు రెట్లు పెరగగా, నీటి వాడకం ఆరురెట్లు పెరిగింది. పరిశ్రమల వాడకానికి నీటి వినియోగం ఇబ్బడి ముబ్బడిగా పెరిగింది. పరిశ్రమలకు నీటి అవసరాలు పెరుగుతున్న కొద్దీ ప్రభుత్వ రాయితీలతో, ప్రజల సొమ్ముతో తమ నీటి అవస రాలను తీర్చుకోవటమే కాకుండా, నీటిపై తమ గుత్తాధిపత్యం కోసం పెట్టుబడిదారుల ప్రయత్నాలు ప్రారంభమైనాయి. పెట్టుబడి దారుల సహజ లక్షణమైన తక్షణ లాభమే తప్ప వారికి నిలకడైన అభివృద్ధి పట్టదు. తాగునీటి అవసరాలు పెరగటంతో పెట్టుబడి దారులకు నీరు ఎంతో లాభసాటి వ్యాపారంగా మారింది. 1992లో డబ్లిన్ వాటర్ కాన్ఫరెన్స్, వరల్డ్ వాటర్ విజన్ నీటిని ఒక ఆర్థిక వస్తువుగా(సరుకు)గా అభివర్ణించింది. జీవించే హక్కు అనేది ప్రజల మౌలిక హక్కు. అందుకు ఆహారం, నీరు, గూడు ప్రజల మౌలిక హక్కుల్లో భాగం. నీరు లేకపోతే జీవితమే ఉండదు. అందువలన అది ప్రజల మౌలిక హక్కు. అది సరుకుగా చూడటం నేరం.మొదటిది, ప్రైవేటీకరణ వలన నీటి వసతుల నిర్వహణ మెరుగుపడుతుందని, నిర్వహణ ఖర్చులు తగ్గుతాయని, సమర్ధవంతంగా నీరు అందుబాటులోకి వస్తుందని. రెండవది, నీరు ఉచితంగా లభించటం వలన అవసరానికి మించి ప్రజలు నీటిని వాడుతున్నారని, ప్రైవేటీకరించడం వలన డబ్బు చెల్లించవలసి రావడంతో నీటిని ప్రజలు పొదుపుగా వాడతారని. ఇవన్నీ ప్రైవేటీకరణను సమర్ధించే వాదనలు. నిజానికి నీరు వృధాగా పోతున్నట్లు ఎక్కడ కన్పించినా, ప్రజలు దానికి మరమ్మత్తులు చేస్తారు. రైతాంగం పైన కూడా ఇలాంటి విమర్శ చేయడం దారుణం. సాగు నీరు వృధా కాకుండా ఉండటానికి నీటి మీటర్లు బిగించాలనే ప్రతిపాదన తెచ్చి తీవ్ర వ్యతిరేకత రావటంతో చంద్రబాబు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. నీటి ప్రైవేటీకరణ జరుగుతున్నది జల వనరుల సంరక్షణ కోసం కాదని, వ్యాపారుల దోపిడీ కోసమన్నది వీరు విస్మరించారు.బహుళ జాతి సంస్థలు ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్‌ల మద్దతుతో పబ్లిక్ నీటి వనరులను ప్రైవేటీకరించి తమతో కాంట్రాక్టు కుదుర్చుకోవడం కోసం అర్ధ వలస దేశాలపై విపరీతమైన ఒత్తిడి చేస్తున్నాయి. ఈ నీటి ప్రైవేటీకరణ మొదట లాటిన్ అమెరికాలో ప్రారంభమై నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు విస్తరించింది. దీంట్లో కూడా ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ పాత్ర కీలకంగా ఉంది. వెనుకబడిన దేశాలకు రుణాలు మంజూరు చేసేటప్పుడు నీటిని ప్రైవేటీకరణ చేయాలని షరతులు విధిస్తున్నాయి.ప్రైవేట్ కంపెనీలు అత్యధిక లాభాలకు నీటిని అమ్మడం అంటే, అది మానవ జీవనానికి అత్యంత మౌలిక అవసరమైన నీటిని సాధారణ ప్రజలకు నిరాకరించడమే. 75% వరకు నీటి వ్యాపారం కొన్ని యూరోపియన్ దేశాల, అమెరికా బహుళజాతి కంపెనీల అదుపులో ఉంది. ఈ కంపెనీలు వివిధ దేశాల ప్రభుత్వాలపై నీటిని, నీటి నిర్వహణను ప్రైవేటు పరం చేయాలని విపరీతమైన ఒత్తిడి పెట్టి విజయం సాధించాయి. నీటిని ప్రైవేటీకరణ చేసినప్పుడు బ్రిటన్‌లో 1988-95 మధ్య నీటి బిల్లులు 67% పెరిగాయి. బొలీవియాలో మునిపల్ నీటి సరఫరా ప్రైవేటీకరణ తర్వాతే నీటి బిల్లులు విపరీతంగా పెరిగాయి. ఆ దేశంలోని కొచమాంబ నగరంలో నీటి యుద్ధాలు జరిగాయి. ఫ్రాన్స్‌లో కూడా నీటి బిల్లులు 150% పెరిగాయి. ఆఫ్రికా ఖండంలో నీటి ప్రైవేటీకరణ తర్వాత ప్రజలకు నీటి హక్కు నిరాకరించబడింది. నీటి ధరలు 45% పెరగగా, కంపెనీ లాభాలు 692% పెరిగాయి. ఈ కంపెనీల సీఈఓల జీతాలు 700% పెరిగాయి. ఒక దశాబ్దం కాలంలోనే దేశంలో ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతో నడిసే ప్రాజెక్టుల సంఖ్య 300కు చేరింది. మహారాష్ట్రలో 48, కర్ణాటకలో 26, తమిళనాడులో 25, ఢిల్లీలో 20, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 15 ప్రాజెక్టులు ప్రైవేట్ భాగస్వామ్యంలో నడుస్తున్నాయి. నీటి సరఫరాలో ఇతర దేశాల్లో లాగానే భారత్‌లోనూ ప్రైవేట్ రంగం విఫలమైంది. టాటా సమూహానికి చెందిన జేయూఎస్‌సిఏ, జెంషెడ్ పూర్‌తో పాటు మైసూర్, భోపాల్, గ్వాలియర్, కొలకతా, హాల్దియా, ముజఫర్‌పూర్, చెన్నయ్ నగరాల్లో జల నిర్వహణ బాధ్యతలు తీసుకుని విఫలమైనాయి.జల విధానం రాక ముందే, భారతదేశంలో 1990లో జల వనరుల ప్రైవేటీకరణ ప్రారంభమైంది. శివనాథ్ నదిలో 23 కిలోమీటర్ల దూరం పాటు రేడియస్ వాటర్ సప్లయ్‌కి 22 సంవత్సరాలు మధ్యప్రదేశ్ ప్రభుత్వం 1998లో ఒక కార్పొరేట్ సంస్థకు లీజుకు ఇచ్చింది. ఫలితంగా మొదటిసారి ఒక నది కార్పొరేట్ సంస్థ చేతుల్లోకి పోయింది. 23 కిలోమీటర్ల నదికి ఇరువైపుల కార్పొరేట్ సంస్థ కంచె వేసింది. ఫలితంగా ఆ పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు నీటిని వాడుకోవటం పైనా, చేపల వేటపైనా నిషేధానికి గురయ్యారు. ప్రైవేటీకరణ దుష్పరిణామాలను గమనించిన రాష్ట్ర పబ్లిక్ అకౌంట్ కమిటీ లీజు ఒప్పందాన్ని రద్దు చేయాలని సిఫార్సు చేసినా, మధ్యప్రదేశ్ ప్రభుత్వం లీజుని కొనసాగించింది. సూయజ్, విలెండి, థేమ్స్ వాటర్, బెక్టెల్ వంటి పెద్ద బహుళజాతి కంపెనీలు భారతదేశంలో నీటి ప్రాజెక్టులు నడుపుతున్నాయి.నీటి వ్యాపారం ద్వారా బడా కంపెనీలు వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తుండగా, ప్రజల జేబులు మాత్రం ఖాళీ అవుతున్నాయి. 1990లలో పార్లే కంపెనీ మనదేశంలో 'బిస్లరీ' పేరుతో వాటర్ బాటిల్స్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం దేశంలో 3వేల ఆర్గనైజ్డ్, 12వేల అన్-ఆర్గనైజ్డ్ వాటర్ బాటిల్ కంపెనీలు ఉన్నాయనే అంచనా ఉంది. పెప్సి, కోకాకోలా వంటి బహుళజాతి కంపెనీలు ఆక్వాఫీనా, కీన్లీ వంటి బ్రాండ్లతో నీటి వ్యాపారం ద్వారా వేల కోట్ల భారత సంపదను కొల్లగొడుతున్నారు. బిస్లరీ, కిన్లే, ఆక్వాఫీనా, బెయిలీ, హిమాలయన్ మినరల్ వాటర్, మానిక్ చంద్ ఆక్సిరిస్ మినరల్ వాటర్, టాటా వాటర్ ప్లస్, రైల్ నీర్‌లు భారతదేశంలో అతిపెద్ద వాటర్ కంపెనీలు. 2022నాటికి భారత్‌లో 43,663 కోట్ల నీటి వ్యాపారం జరగగా, 2024 నాటికి ప్రతి సంవత్సరం 60,500 కోట్ల నీటి వ్యాపారం జరుగుతుందనే అంచనా ఉంది.బడా వ్యాపార సంస్థల నీటి వ్యాపారం ప్రమాదంగా మారి ప్రపంచవ్యాపితంగా నీటి కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని అనేక మంది నిపుణులు తెలియచేస్తున్నారు. భారతదేశంలో 2050 నాటికి నీటి సంక్షోభం ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని కూడా నివేదికలు తెలుపుతున్నాయి. ఈ పరిస్థితుల నుంచి ప్రజలు బయటపడాలంటే, సహజ నీటి వనరులపై ప్రజలదే హక్కని, నీటి వనరులను ప్రైవేటీకరణ చేసే హక్కు ప్రభుత్వాలకు లేదని, బహుళజాతి కంపెనీల నీటి వ్యాపార అనుమతులను రద్దు చేయాలని ప్రపంచ దేశాల ప్రజలు, భారతదేశం ప్రజలు ఉద్యమించాలి.

# పాతబస్తీ బోనాలకు అన్నీ ఏర్పాట్లు : మంత్రి తలసాని



**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :** వచ్చే నెల 16 వ తేదీన జరిగే ఓల్డ్ సిటీ ఆషాడ బోనాల ఉత్సవాల నిర్వహణ కోసం 250 కోట్ల రూపాయల వ్యయంతో వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. బుధ వారం సాలార్జంగ్ మ్యూజియంలో ఓల్డ్ సిటీ బోనాల నిర్వ హణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వ హించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్న ముఖ్య మంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు చెప్పారు. బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ఎన్నో సంవత్సరాల నుండి గత ప్రభుత్వాలకు విన్న విస్తున్నా పట్టించుకోలేదని, తెల ంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర పం డుగగా ప్రకటించారని, నాటి నుండి ప్రభుత్వం అన్ని ఏర్పా ట్లు చేస్తూ ఘనంగా నిర్వహిస్తూ వస్తుందని వివరిం చారు. గొప్పగా బోనాల ఉత్సవాలను జరుపు కోవాలనే ఉద్దేశంతో వివిధ దేవాలయాలకు ఆర్ధిక సహాయం అందించేందుకు గాను ప్రభుత్వం 15 కోట్ల రూపాయలను విడుదల చేసిం దని వివరించారు. ప్రైవేట్ దేవాలయాలకు ఆర్ధిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా మాత్రమేనని చెప్పారు. బోనాల ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, ఎలాంటి ఆటంకాలు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని చెప్పారు. ప్రశాంతమైన వాతావరణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు జరిగేలా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం అఅ కెమె రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇతర జిల్లాల నుండి అదనపు పోలీసు బలగాలను బోనాల ఉత్సవాల నిర్వ హణ కోసం రప్పించడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా భక్తులు, వాహనదారులు ఇబ్బందులకు గురి కాకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం జరుగుతుందని అ న్నారు. వివిధ ఆలయాల వద్ద భక్తుల తోపులాటలు జరగ కుండా భారికేడ్ లను ఏర్పాటు చేయడం జరుగు తుందని, అదేవిధంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌లు, జనరేటర్ లను అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆలయాల వద్ద ఎక్కడా సీవరేజ్ లీకేజీ లు లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని వాటర్ వర్క్స్ అధికా రులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్ధం ఖీఅ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తుందని అన్నారు. రహదారుల మరమ్మతులు, వాటర్, సీవరేజ్ లైన్ వంటి అభివృద్ధి పనులు ఏమైనా ఉంటే వచ్చే నెల 13వ తేదీ లోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఆలయ పరిసరాలు, కాలనీలు, రోడ్లపై ఎక్కడా చెత్త లేకుం డా తొలగించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిరంతర పారిశుధ్య నిర్వహణ కోసం అదనపు శానిటేషన్ సిబ్బందిని నియమిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రాంతాలలో స్ట్రీట్ లైట్‌లు వెలిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అక్కన్న మాదన్న, సబ్జిమండి ఆలయాలకు అమ్మవార్ల ఊరేగింపు కోసం అంబారి (ఏనుగు) ను ప్రభుత్వమే ఏర్పాటు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాలలోని ప్రజ లలో వీక్షించే విధంగా ప్రత్యక్ష ప్రసారం జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. 17 వ తేదీన అక్కన్న మాదన్న దేవాలయం నుండి డిల్లీ దర్వాజ వరకు నిర్వహించే ఉమ్మడి దేవాలయాల ఊరే గింపు కు కూడా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. ఊరేగింపును కొంచెం త్వరగా ప్రారంభించాలని నిర్వాహ కులను మంత్రి కోరారు. క్రిందకు వేలాడుతూ ఉండే విద్యుత్ తీగలను తొలగిం చాలని, అవసరమైన చోట్ల రోడ్ల మర మ్మతులు చేపట్టాలని అన్నారు. దమయంతి భవన్, డిల్లీ దర్వాజల వద్ద త్రీడీ మ్యా పింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలనే దేశరాజ ధాని డిల్లీ, విజయవాడ లలో కూడా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్స వాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ప్రజలు సంతో షంగా ఉండాలి. పండుగలను గొప్పగా జరుపుకోవా లనేది ముఖ్యమంత్రి కె సి ఆర్ ఆలోచన అన్నారు. మన పండుగలు ఎంతో గొప్ప వని, విశ్వవ్యాప్తంగా బోనాలు, బతుకమ్మ వంటి పండుగలను, జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని మంత్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో బేగంబజార్ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఉమ్మడి దేవాలయాల కమిటీ చైర్మన్ ఆలె భాస్కర్ రాజ్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ, జోనల్ కమిషనర్ సామ్రాట్ అశోక్, ఖీఆూ వెంకటేశ్వర్లు, వాటర్ వర్క్స్ డైరెక్టర్ కృష్ణ, సౌత్ జోన్ ఆఅఖ సాయి చైతన్య, ట్రాఫిక్ ఆఅఖ అశోక్ కుమార్, ఆర్ అండ్ బి ాఇ హఫీజుద్దీన్, టూరిజం ఓఆ మనోహర్, ట్రాన్స్ కో ాఇ అబ్దుల్ రహమాన్, వివిధ దేవాలయాల కమిటీ ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# త్యాగం, విశ్వాసానికి ప్రతీక... బక్రీద్

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు:** ఈ ఏడాది జూన్ నెలా ఖరున ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకొంటు న్నారు. ఇస్లాం మతాన్ని విశ్వసించే ప్రజల పండుగలలో బక్రీద్ ముఖ్యమైనది. త్యాగానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకొంటారు. ఇస్లాం సంప్రదాయం జిల్హిజ్ మాసంలో చంద్ర దర్శనం అనంతరం బక్రీద్ పండుగ జరుపు కుంటారు. ఈ సంవత్సరం మన దేశంలో ఈద్ ఉల్-అదా అంటే బక్రీద్ జూన్ 29వ తేదీ గురువారం నిర్వహి స్తుండగా.. సౌదీ అరేబియాలో జూన్ 28న ఈద్ ఉల్-అధా జరుపుకొంటున్నారు. ఇస్లాంలో, ఈ రోజున త్యాగానికి ప్రత్యేక ప్రాముఖ్యం ఇచ్చారు. బక్రీద్ పండుగ ప్రాముఖ్యం, ఈ పండుగ విశిష్టత గురించి తెలుసుకోండి. ఇస్లాం మత పెద్దల అభిప్రాయం ప్రకారం, ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం మొహమ్మద్ తనను తాను దేవుని ఆరాధనకు అంకితం చేసుకున్నాడు. అతని ఆరాధన పట్ల అల్లా ఎంతగానో సంతో షించాడు. ఒకరోజు అల్లా ప్రవక్త హజ్రత్ ఇబ్రహీంను పరీక్షించాలని నిర్ణయించుకున్నాడు. ఇబ్రహీం వద్దకు వచ్చి, నీకు అత్యంత ప్రియమైన లేదా అత్యంత విలువైన వస్తువును త్యాగం చేయమని అడిగాడు, అప్పుడు ఇబ్రహీం తన సొంత కుమారుడిని బలి ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు. అప్పుడు అల్లా ఇతను నీ కుమారుడు కదా అని అడిగాడు.అప్పుడు



ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం మొహమ్మద్ తన కుమారుని కంటే తనకు ప్రియమైనది కానీ, విలువైనది కానీ ఏదీ లేదని చెప్పాడు. అతన్ని త్యాగం చేయడానికి ముందుకొచ్చాడు. అతను తన కొడుకును బలి ఇవ్వాలనుకున్న వెంటనే, అల్లా ఇబ్రహీం కొడుకు స్థానంలో ఒక గొర్రెను ఉంచాడు, అతని కుమారుడిని మళ్లీ అతనికి అప్పగించాడు. బలి ఇచ్చే స్థలం లో గొర్రెను చూసి ఆశ్చర్యపోయిన ఇబ్రహీం తన కొడుకు గురించి అల్లాను ఆరా తీస్తాడు. అప్పుడు, అల్లా నాపై నీ కళంకమైన భక్తిని చూసి, నేను ఓడిపోయాను. నీ భక్తికి నేను సంతోషిస్తున్నాను అని ఇబ్రహీం కుమారుడిని అతని వద్దకు తిరిగి ఇస్తాడు. అప్పటి నుంచి బక్రీద్ పండుగను జరుపుకోవడం మొదలైంది. బక్రీద్ పండుగలో గొర్రెలను బలి ఇచ్చే సంప్రదాయం పుట్టింది.ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం, జిల్హిజ్ నెలను సంవత్సరంలో చివరి నెలగా భావిస్తారు. ఈ నెలలో మొదటి రోజు ముస్లిం సోదరులకు చాలా ముఖ్యమైనది. ఈ రోజు చంద్రుని దర్శనంతో, బక్రీద్ లేదా ఈద్ ఉల్-అదాను ప్రకటిస్తారు. చంద్రుడు దర్శనమిచ్చిన పదవ రోజున బక్రీద్ పండుగ జరుపు కొంటారు. ఇస్లామిక్ విశ్వాసాల ప్రకారం, ఈద్-ఉల్-అదా ఇస్లామిక్ క్యాలెండర్ చివరి నెలలో జరుపుకొంటారు. ఈద్ తర్వాత రెండు నెలల తర్వాత బక్రీద్ జరుపుకుంటారు. బక్రీద్ ఇస్లాంలో త్యాగానికి చిహ్నంగా పరిగణిస్తారు. బక్రీద్ నాడు, ఈద్-ఉల్-ఫితర్ నాడు అంటే, ఈద్ పండుగ రోజున గొర్రెలను బలి ఇచ్చి, ఖీర్ తయారు చేసి, పొరుగువారికి పంపిణీ చేస్తారు.ముస్లిం సోదరులు ఈ రోజు ఈద్గాలు, మసీదుల్లో ప్రార్థనలు చేస్తారు. బక్రీద్ రోజు ఉద యం నమాజ్ చేయడంతో ఈ పండుగ ప్రారంభమవు తుంది. ఈ సంతోషకరమైన సందర్భాలలో పేదలకు సహాయం చేయాలని ఇస్లాంలో పేర్కొన్నారు. బక్రీద్ బక్రీద్ పండుగ రోజున ఏ జంతువును బలి ఇచ్చినా దాని మాంసాన్ని మూడు భాగాలుగా కోయాలి. ఈ 3 భాగాలలో కొంత భాగాన్ని పేదలకు పంచాలి. రెండవ భాగాన్ని బంధువులకు పంచి, మూడవ భాగాన్ని ఇంటివారు ఉపయోగించాలనే సంప్రదాయం ఉంది. బక్రీద్ ముస్లిం సమాజానికి పవిత్రమైన పండుగ, ఇబ్రహీం త్యాగం, అల్లాకు విశ్వాసుల భక్తిని గుర్తుచేసే రోజు.

# భగ్గుమంటున్న కూరల ధరలు

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు:** టమోటా సామాన్యుడికి టాటా చెబుతోంది. పచ్చిమిర్చి ధర వింటేనే గొంతు మండిపోయేలా ఉంది. ఇలా ఏ కూరగాయ ధర చూసుకున్నా గుండె ధడ మొదలవుతోంది. ప్రస్తుతం టమోటా వంద రూపాయలకుపైగానే పలుకుతోంది. పచ్చిమిర్చి 150 రూపాయలకు సమీపంలో ఉంది. కిలో 50 రూపాయల కంటే తక్కువ ఏదీ లేదు. ఉల్లి మాత్రమే వందకు మూడు నాలుగు కిలోలు ఇస్తున్నారు. అది ఒక్కటి మినహా వేరే ఏ కూగాయలు కూడా సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయింది. కూరగాయలు కొందామని వెయ్యిరూపాయలు పట్టుకెళ్తే కిలో చొప్పున గట్టిగా 10 రకాల కూరగాయాలు కొనే పరిస్థితి లేదు. అందుకే చాలా మంది అర్ధకిలో, పావు కిలోతో సరిపెట్టుకుంటున్నారు. మంచి కారం ఉన్న పచ్చి మిర్చి 150 రూపాయల వరకు ఉంది. ఒకానొక దశలో ఇది 200 రూపాయల వరకు వెళ్లి రెండు రోజులుగా కాస్త తగ్గింది. టమోటా అయితే పెట్రోల్‌లా మండుతోంది. ప్రస్తుతం వంద రూపాయల వద్ద ఉంది. ఇది మరింత పెరిగే అవకాశందని సమాచారం.



అరటి కాయలు ఒక్కొక్కటి 20 రూపాయలు చెబుతున్నారు. మునక్కాయలు అయితే ఒకటి పది రూపాయలు చెబుతున్నారు. ఆకు కూరల సంగతి సరే సరి. ఒకప్పుడు 20 రూపాయలు ఇస్తే ఇంటిల్లపాది ఏదైనా ఆకుకూర తినేటోళ్లు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రెండు చిన్న చిన్న కట్టలు కట్టి 20 రూపాయలు చెబుతున్నారు. గట్టిగా తింటే ఒకరి కూడా సరిపోని పరిస్థితి ఉంది. పాలకూర, తోటకూర, గోంగూర, బచ్చల కూర ఇలా ఏ ఆకు కూర తీసుకున్నా ఇదే పరిస్థితి. కొత్తిమీర, పుదీనా అయితే వాసన చూడటానికి కూడా వీల్లేనంతగా పెరిగిపోయింది.

మిగతా ప్రాంతాలతో పోల్చుకుంటే హైదరాబాద్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. వర్షాల కారణంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే కూరగాయలు సరఫరా పడిపోయిందని వ్యాపారులు చెబుతున్నారు. అందుకే కూరయగాయల ధరలు ఇంతలా మండిపోతున్నాయని అంటున్నారు. మరో నెల రోజుల పాటు ఈ పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం అమల్లో ఉన్న కూరగాయల ధరలు

టమోట- 100
పచ్చిమిర్చి 120
కాకరకాయ- 70
దొండకాయ- 50
బెండకాయ-50
బీన్స్-80
క్యారెట్-60
వంకాయ-50
బీరకాయ- 60
గోరుచిక్కుడు- 60

చివరకు నాన్‌వెజ్ ధరలు మండిపోతున్నాయి. కోడిగుడ్డు ధర 7 రూపాయలకు చేరుకుంది. చికెన్ 300 వరకు ఉంది. మటన్ ఎప్పుడో ఉన్నత వర్గాల వస్తువుగా మారిపోయింది.

గుడ్డు- 7 రూపాయలు
చికెన్-300
మటన్ - 800

పచ్చిమిర్చి, టమోటా, క్యారెట్, క్యాప్సికమ్ కర్ణాటక నుంచి రావాల్సి ఉంది. బంగాళదుంపలు గుజరాత్ నుంచి రావాల్సి ఉంది. మరికొన్ని కూరగాయలు కర్నూలు నుంచి రావాల్సి ఉంది. వాతావరణం పరిస్థితులు, స్థానికంగా ఉన్న డిమాండ్ మేరకు అక్కడి నుంచి సరఫరా తగ్గిపోయింది. దీంతో తెలుగు రాష్ట్రాల మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడింది. అందుకే వంటింట్లో మంటలు వస్తున్నాయని అంటున్నారు వ్యాపారులు. మహారాష్ట్రలో పంట నష్టం జరిగింది. పశ్చిమ బెంగాల్, ఒడిశా, బంగ్లాదేశ్‌కు ఎగుమతి చేయడంతో టమాటా ధరలకు రెక్కలొచ్చాయి. ఈ ఏడాది సాధారణం కంటే 30 శాతం పంట దిగుబడి తక్కువగా ఉందని కోలార్ కు చెందిన రైతులు చెబుతున్నారు. గతేడాదితో పోల్చితే టమాటా ధరలు చాలా ఎక్కువ అని చెప్పవచ్చు. ఒకేసారి భారీగా టమాటా దిగుబడి రావడం, సాగు కూడా అధిక మొత్తంలో ఉండటంతో గతేడాది కేజీ టమాటా రూ.5కు పడిపోయింది.

# సీఎం కేసీఆర్ పాలనను చూసి బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు
- బీజేపీ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో భారీ చేరికలు



కోరుట్ల – ప్రభాత సూర్యుడు : ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరడానికి చాలామంది ఆసక్తి చూపుతున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు బీజేపీ ముఖ్య నాయకులు, మూడో వార్డు బీజేపీ అభ్యర్థిగా గత కౌన్సిలర్ ఎన్నికల్లో పోటీ చేసిన దొబ్బల వెంకటేష్, బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎస్కే వాజీద్ తోపాటు 30 మంది ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.. వారి వెంట అన్వర్, సంజయ్, రాజేశం, పవన్, చింటూ, రమేష్ నాయక్, విజయ్, నరహరి, ముఖేష్, మనోజ్, ఉదయ్, అజయ్, భువన్, ప్రణయ్, మాధవ్, ఫాహద్, హాఖిల్ బీజేపీ నాయకులు పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీని బలోపితం చేసి రానున్న రోజుల్లో కోరుట్ల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.. ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనమైన విజయం కోసం కోరుట్ల అభివృద్ధి కోసం పనిచేయాలని తెలిపారు.

ఈ కార్య(క్రమంలో కోరుట్ల బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్, మూడో వార్డు కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మైనార్టీ అధ్యక్షులు ఫహీమ్, ఇతర కౌన్సిలర్లు, సర్పంచులు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మంత్రి పర్యటనలో అపశృతి



బేతంచర్ల – ప్రభాత సూర్యుడు : మంత్రి పర్యటనలో అపశృతిమంత్రి బుగ్గనపై తేనెటీగల దాడి.మంత్రిపై టవాలు కప్పి రక్షించిన అంగరక్షకులు బేతంచర్ల, ఉదయం న్యూస్: ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి బేతంచర్ల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను శంకుస్థాపన చేసే కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల మండలంలోని కనుమకింది కొట్టాల గ్రామంలో వెలసిన బిల్వ సర్గం గుహలలో చేపట్టిన ప్రహరీ పనులను పరిశీలించేందుకు బుధవారం నాడు పరిశీలిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అక్కడున్న తేనెటీగల గుంపు దాడి చేయడంతో రెవిన్యూ సిబ్బంది, జర్నలిస్టులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు దాదాపుగా 40 మంది గాయపడ్డారు. వీరిని బేతంచర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని కర్నూల్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. వీరిని ఆర్థిక శాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి,నాగ భూషణ ంరెడ్డి, ఎమ్మార్వో, ఆర్డీవోలు పరామర్శించారు. గత మూడు నెలల క్రితం కూడా ఇదే తరహాలో తినతిగల దాడి జరగడంతో అందులో దాదాపుగా పదిమంది తేనెటీగల దాడిలో గాయపడిన విషయం తెలిసిందే ఇది రెండోసారి కావడం విశేషం దీనిపై అధికారులు తగు జాగ్రత్త తీసుకోవాలని కోరుతున్నారు.

## పీవీకి భారతరత్న ఇవ్వాలి

**పివి నరసింహారావు సేవలలు మరువలేం**

**పూల మాలవేసి నివాళులర్పించి, జయంతి వేడుకలు**



ఎమ్మిగనూరు –ప్రభాత సూర్యుడు : జిల్లా ఓబీసీ చైర్మన్ ఎం కాశీం వలి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు పట్టణంలో బుధవారం రోజున మాజీ ప్రధానమంత్రి వర్యులు పీవీ నరసింహారావు జయంతి వేడుకల సందర్భంగా ఒకేషనల్ కళాశాలలో పూలమాల వేసి నివాళులర్పించి, విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, కేంద్రం పివికి భారతరత్న ఇవ్వాలని తెలుగుజాతి ముద్దుబిడ్డ బహుభాషా గోవిందుడు పీవీ నరసింహారావు అని తెలియజేశారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రి హయాంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదన్ని తెలిపారు. అనేక సంఘసంస్కరణ ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని తెలిపారు. అనేక పథకాలను జాతీయకరణ చేసిన ఘనత ఈయనదే. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. తెలుగు రాష్ట్ర అభివృద్ధి కొరకు అనేక పథకాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు వై జిల్లా అధ్యక్షుడు వీరేష్ యాదవ్, అజయ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హ్యాట్సాఫ్ మహ్మద్ భాయ్



గద్వాల్ – ప్రభాత సూర్యుడు : నిత్యం దుకాణం ముందు రోడ్డుపై గుంతలలో పడుతూ వెళ్తున్న సంఘటనలను కళ్ళార చూసిన అహ్మద్ టిఫిన్ సెంటర్ యజమాని మహ్మద్ భాయ్ సొంత ఖర్చులతో ఆ గుంతను పూడ్చి వేసే పనిని ఎంచుకున్నారు.అటుగా వందల పర్యాయాలు అది , కారులు, ప్రజాప్రతినిధులు వెళ్తున్నా నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తుండటంతో ఎవరికి చెప్పినా ఏమి లాభం అనుకుని పని పూర్తి చేశారు. నడిరోడ్డుపై గుంతను పూడ్చుతున్న మహ్మద్ భాయ్ ను చూసిన వారందరూ హ్యాట్సాఫ్ మహ్మద్ భాయ్ అంటూ అటుగా వెళ్తున్నారు. ఇలాగే ప్రజలందరూ వారి వారి దుకాణాల ముందు, ఇళ్ల ముందు ఇలా గుంతలు పడినా, చెత్త పడినా మిది ఏ దారి అంటే గోదారి అన్నట్టుగా వ్యవహరించే వారిని అడగకుండగా ఎవరిది వారు తీసేసుకోవడం, పూడ్చుకోవడం అలవాటు చేసుకుంటే మంచిది అనుకుంటున్నారు పట్టణ ప్రజలు.

# సిపిఐ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి



డిజిపి అంజనీ కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న చాడా వెంకట్ రెడ్డి తదితరులు

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు : సిపిఐ నేతలపై పెట్టిన అక్రమ కేసులకు వెంటనే ఎత్తివేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేవకు తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్‌కు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లావెంకట్‌రెడ్డి, ఈటి నర్సింహలతో కలిసి బుదవారం వినతి పత్రాన్ని అందజేశారు. రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 215–224లోసుమారు 100 ఎకరాల భూదాన్ భూమిలో 10 వేల మంది నిరుపేద కుటుంబాల ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారని, అట్టి గుడిసెలను తొలిగించేందుకు స్థానిక రెవెన్యూ అధికారులు ప్రైవేట్ భూకబ్జాదారులతో కుమ్మకై గుడిసెలను తొలగించే ప్రయత్నాన్ని అడ్డుకొని, గుడిసెలు వేసుకొని జీవిస్తున్న నిరుపేదలకు అండగా నిలిచిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, పానుగంటి పర్వతాలు, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, సిపిఐ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సెలర్ హరి సింగ్ నాయక్‌లతో సహా 21 మంది సిపిఐ నేతలు, కార్యకర్తలపై హయత్ నగర్ పోలీసులు అక్రమ కేసులు బనాయించారని, సిపిఐ నేతలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, ఈ.టి. నరసింహ, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాల్మాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యది రెడ్డి, పానుగంటి పర్వతాలు తదితరులు బుధవారం హైదరాబాద్ డిజిపి కార్యాలయంలో రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఆచార్య వినోబా బావే భూదాన్ భూములను పేదలకు పంపిణి చేయడానికి సేకరించాడని, ఆ భూములు పేదలకే చెందుతాయి కాబట్టి ఆరునెలల క్రితం కొన్ని వేల ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనార్టీల ప్రజలు అక్కడ గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, కొంతమంది రియల్ వ్యాపారులు నకిలీ పత్రాలను సృష్టించి, రెవెన్యూ మరియు పోలీసుల అండతో గుడిసెలను తొలిగించే ప్రయత్నం చేస్తున్నారని, పోలీసులు భూకబ్జాదారులపై కేసులు పెట్టకుండా గుడిసెల కూల్చివేతలను అడ్డుకొని, పేదల పక్షాన నిలిచిన సిపిఐ నేతలపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని డిజిపి అంజనీ కుమార్‌కు వివరించారు. భూదాన్ భూమిపై పూర్వాపరాలు పరిశీలించి ప్రస్తుతం నివాసముంటున్న 10 వేల కుటుంబాల ప్రజల గుడిసెలు తొలగించకుండా, భవిష్యత్‌లో ు అక్రమ కేసులు పెట్టకుండా ఉండేవిధంగా ఆదేశించి, పేదలకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం చాడ వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పేదల కోసం సేకరించిన భూదాన్ భూములలో పేదలు గుడిసెలు వేసుకుంటే తప్పేమిటని, వందల ఎకరాల భూదాన్ భూములను బడా కబ్జాదారుల కబంధహస్తాల్లో ఉంటె రెవిన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు. కుంట్లూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 215 నుండి 224 వరకు సుమారు 100 ఎకరాల భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న ప్రజలకు వెంటనే పట్టాలిచ్చి, భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు చాడ వెంకట్ రెడ్డి డిమాండ్ చేసారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిషన్ రెడ్డి తదితరులు

## నియోజకవర్గ అభివృద్దే ప్రధాన ధ్యేయం : మంచిరెడ్డి

ఇబ్రహీంపట్నం – ప్రభాత సూర్యుడు : ప్రణాళిక బద్దంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో 7 కోట్ల 92 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కిషన్ రెడ్డి బుదవారం ప్రారంభించారు. అనంతరం కొంగర కలాన్‌లోని సర్వే నంబర్ 300లో 3.5 ఎకరాల విస్తీర్ణంలో క్రీడా ప్రాంగణం కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకర్గం అభివృద్దే ద్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.

## మూడో రోజు రైతుబంధు రూ.1325.24 కోట్లు

హైదరాబాద్ – ప్రభాతసూర్యుడు : మూడవ రోజు బుధవారం 10.89 లక్షల రైతుల ఖాతాలలో జమ అయిందని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఇప్పటి వరకు 50.43 లక్షల మంది రైతుల ఖాతాలలో రూ.3246.42 కోట్లు జమ చేసాం. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో పథకాల అమలవుతోంది. వ్యవ సా యం, రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది. అందుకే జనాభాలో అధికశాతం ఆధార పడిన వ్యవసాయరంగం బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ చేయూతనిస్తున్నారని అన్నారు.

## ఆర్థిక సంస్కరణల జాతిపిత పివి నరసింహారావు

**మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు : మాజీ ప్రధానమంత్రి పివి 102 వ జయంతి సందర్భంగా పివి ఘాట్ లో బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాళులు అర్పించారు. మంత్రిమాట్లాడుతూ దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తొలి తెలుగు వ్యక్తి పివి నరసింహ రావు. సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కిచ్చిన గొప్ప నాయకుడు పివి. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం పివి సేవలను ఎల్లప్పుడూ స్మరించుకుంటూ తగినరీతిలో గౌరవిస్తుందని అన్నారు. . అయన చేసిన సేవలకు గుర్తింపు గా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని మంత్రి తలసాని డిమాండ్ చేసారు.

## సివిల్స్ మెయిన్ పరీక్షలకు ఉచిత కోచింగ్

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు : యూపీఎస్సీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్, మెయిన్ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఉచ్చేందుకు ఉస్మానియా యూనివర్సిటీ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. బీసీ నిరుద్యోగ అభ్యర్థులకు జూలై 31 నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ 30వ తేదీ వరకు ఓయూ క్యాంపస్‌లో లాంగ్ టర్మ్ కోచింగ్ ఉచిత కోచింగ్ ఇవ్వనున్నారు. ఇందుకు సంబంధించి 150 మందిని ఎంపిక చేయనున్నారు. తొలి 50 మందిని మెరిట్ ప్రాతిపదికన ఎంపిక చేస్తారు. మరో 100 మందిని స్క్రీనింగ్ పరీక్ష ద్వారా ఎంపిక చేయనున్నట్లు జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జి ఆశన్న తెలిపారు. అందుకు జూలై 16న స్కీనింగ్ పరీక్ష నిర్వహించనున్నారు.సివిల్స్ ఉచిత శిక్షణకు ఎంపికైన వారికి వసతి, భోజన సదుపాయం, రవాణా ప్రయోజనాల కోసం నెలకు రూ.5,000 చెల్లిస్తారు. అలాగే ఉచిత శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు రూ.5,000 విలువైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందిస్తారు. అంతేకాకుండా లైబ్రరీ సౌకర్యం కూడా ఉంటుంది. ఈ అవకాశాన్ని నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్ విధానంలో అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నం: 040–24071178 కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLA-PURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com